ఉత్తమ సేవకులకు పురస్కారాలు

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి శుక్రవారం పురస్కారాలు ప్రదానం చేశారు. ఉత్తమ ఉద్యోగులకు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.



పురస్కారాలు పొందిన యలమంచిలి మున్సిపల్ ఉద్యోగులు



కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి నుంచి పురస్కారం అందుకుంటున్న కోటవురట్ల ఏపీఎం రమణకుమారి



కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి నుంచి పురస్కారం అందుకుంటున్న యలమంచిలి గైనకాలజిస్టు నిహారిక

నక్కపల్లి: స్థానిక ఏఈ నాగభూషణంకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ పురస్కారం అందజేశారు. నాగభూషణంను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వర రావు, ఎంపీడీవో శ్రీనివాస్ అభినందించారు.

పాయకరావుపేట: స్థానిక సీఐ పి.అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ కె.నూకరాజు, నామవరం గ్రామ కార్యదర్శి ఎం.మల్లికార్జునాచారి, మాసాహేబుపేట గ్రామ కార్యదర్శి జె.నరేష్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పాయకరావుపేట శాఖా గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు ఉత్తమ ఉద్యోగిగా విశాఖపట్నం కలెక్టర్ మల్లికార్జునరావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

ఎస్.రాయవరం: మండలంలో నలుగురు అధికారులకు పురస్కారాలు లభించాయి. ఎంపీడీవో రామచంద్ర మూర్తి, మండల సర్వేయర్ త్రిమూర్తి, దార్లపూడి సచివాలయ కార్యదర్శి రమేష్‌బాబు, వాకపాడు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

కోటవురట్ల: మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన ఏపీఎం రమణకుమారి, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఏవో సరోజినీ, కార్యదర్శులు నరసింహరావు, జ్యోత్స్న, డిజిటల్ అసిస్టెంట్ సరోజినికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. వీరికి కలెక్టర్ జ్ఞాపకలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

మునగపాక: మండలంలోని చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్తేర్‌రాణి, ఉపాధిహామీ పథకంలో ఏపీవోగా సేవలందిస్తున్న ఎరకయ్య, తిమ్మరాజుపేట వీఆర్వోగా పనిచేస్తున్న రమేష్, అరబుపాలెం పంచాయతీ కార్యదర్శి రమణ కలెక్టర్ నుంచి పురస్కారాలు అందుకున్నారు. వీరిని సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, భీమిశెట్టి మంగలక్ష్మి,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తదితరులు అభినందించారు.

రాంబిల్లి: మండలంలో దిమిలి పంచాయతీ కార్యదర్శి గంటా రాజుబాబు, కట్టుబోలు సర్వేయర్ ఎం.పి.అరుణ్ కుమార్, వాడనర్సాపురం వీఆర్వో బండారు శ్రావణి కలెక్టర్ నుంచి పురస్కారాలు అందుకున్నారు.

యలమంచిలి రూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా యలమంచిలికి చెందిన పలువురు ఉద్యోగులు,అధికారులు అవార్డులు అందుకున్నారు. స్థానిక సామాజిక ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.నిహారిక, పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారిణి జి.నీలిమ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ బీబీ,మెప్మా ఆర్పీ సత్య ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు.



విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న లైబ్రేరియన్ లక్ష్మణరావు



జిల్లా కలెక్టర్ పట్టాన్‌శెట్టి నుంచి పురస్కారం అందుకుంటున్న చూచుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్తేర్‌రాణి, ఏపీవో ఎరకయ్య, తిమ్మరాజుపేట వీఆర్వో రమేష్ , అరబుపాలెం పంచాయతీ కార్యదర్శి రమణ



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న పాయకరావుపేట డీటీ కె.నూకరాజు, పాయకరావుపేట సీఐ పి.అప్పలరాజు, నక్కపల్లి ఏఈ నాగభూషణం, నామవరం గ్రామ కార్యదర్శి మల్లికార్జునచారి, మాసాహేబు పేట గ్రామ కార్యదర్శి నరేష్

ఘనంగా సాయిబాబా తీర్థ మహోత్సవం



తీర్థం వద్ద జనం సందడి



చింతలపాలెంలో సాయిబాబా ఆలయంలో పూజలు



విద్యుద్దీపాలంకరణ

కశింకోట: మండలంలోని చింతలపాలెంలో శనివారం రాత్రి సాయిబాబా తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ తదితరులు తీర్థ మహోత్సవానికి హాజరయ్యారు. వారిని ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది. సర్పంచ్ కొట్టి రాము తదితరులు పాల్గొన్నారు. జాతీయ రహదారిపై మహిళల అలంకరణ వస్తువులు, పిల్లల ఆట వస్తువులు, తిను బండారాలు అమ్మకాలు జోరుగా సాగాయి. రంగుల రాట్నాలపై యువతీ యువకులు ఉత్సాహంగా తిరిగారు. తీర్థం సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకల నియంత్రణకు సీఐ ఎం.వినోద్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు.

ఎలక్ట్రీషియన్ డేగా ప్రకటించాలని ర్యాలీ

నర్సీపట్నం: జనవరి 27వ తేదీని ఎలక్ట్రీషియన్స్ డేగా ప్రకటించాలని కోరుతూ విజయలక్ష్మి దుర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. థామస్ అల్వా ఎడిషన్ బల్బు కనిపెట్టిన 27వ తేదీని ఎలక్ట్రీషియన్ డేగా ప్రభుత్వం గుర్తించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎ.ఎ.రావు, ఎస్.రాజు కోరారు. వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి సరైన గుర్తింపు ఇచ్చి, రాయితీలు కల్పించి ఎలక్ట్రీషియన్లను ఆదుకోవాలన్నారు.

క్లుప్తంగా

ఆడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు సాగు సూచనలు



ఆడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు సలహాలిస్తున్న శాస్త్రవేత్తలు

రావికమతం: కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్స్యవానిపాలెం గ్రామ రైతులకు చీడపీడలు, వాటి నివారణకు సలహాలు సూచనలు ఆడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు అందించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ పలు సలహాలిచ్చారు. వరి మాగాణిలో దుక్కి దున్నకుండానే అపరాలు సాగు చేయడం లాభదాయకమన్నారు. అపరాల పంట తొలినాళ్లలో ఆశించే పురుగులు, వాటి సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. మినప ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తే, వాటి నివారణకు వేపనూనె లీటరు నీటికి ఐదు మిల్లీ లీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

నాతవరం ఎంపీడీవో హనుమంతరావు బదిలీ

నాతవరం: స్థానిక ఎంపీడీవో ఎస్.హనుమంతరావు తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన ఆర్నెల్ల క్రితం ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేసినట్లుగా కమిషనరేటు నుంచి ఆదేశాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడకు ఇతర జిల్లా నుంచి అధికారి రానున్నట్టు తెలుస్తోంది.

జన జాతర

అనకాపల్లి: గౌరీపరమేశ్వరుల అమ్మవారి సంబరంతో అనకాపల్లి హోరెత్తింది...భారీ విద్యుత్ దీపాల సెట్టింగ్‌లు, డప్పుల మోతలు సాంస్కృతిక కార్యక్రమాలతో గవరపాలెం సందడిగా మారింది. గౌరీపరమేశ్వరుల అమ్మవారి మహోత్సవం శనివారం అంగరంగవైభవంగా జరిగింది. రోడ్లన్నీ జనాలతో కిటకిటలాడాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన నేలవేషాలు, పెద్ద ఎత్తున నిర్వహించిన స్టేజ్ ప్రోగ్రామ్‌లో ఆకట్టుకున్నాయి. యువకులు ఉత్సహంగా పాల్గొన్నారు.











సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు

రూ.5.65 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం

- పనులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: గిరిగ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. వి.బి.పేటలో శివారు కొండేంపూడి, గొప్పూరు, జైపురం, ముడిచర్ల గ్రామాలకు వెళ్లేందుకు రూ.5.65 కోట్లతో నిర్మించే తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ దార్శనికుడని, ఓట్ల కోసం ఏ రోజూ జనాలను మభ్య పెట్టలేదన్నారు. వి.బి.పేట శివారు గ్రామాల్లో 250 జనాభా ఉందని, గత పాలకులు రోడ్లు వేస్తామని వీరిని నమ్మించి మోసగించారన్నారు. వీరి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే నిధులు మంజూరు చేశారన్నారు. ఇక్కడ రోడ్డుపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేసినట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. దీనికి నాలుగు గ్రామాల పెద్దలు స్పందించి వారిని తమ గ్రామాలకు రాకుండా తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వంటాకు నర్సింహమూర్తి, ఎంపీపీ కురచా జయమ్మ, పోతల రమణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, నాయకులు సుంకర శ్రీను, విశాఖ డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, షేకు సూర్యనారాయణ, సోలం కొండబాబు, కోట గంగరాజు, ఆగరి రాము పాల్గొన్నారు.

వెంకన్నకు తోమాల సేవ

పెందుర్తి: వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం తోమాల సేవ జరిపారు. సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ జరిగాయి. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం వెంకటాద్రి దిగువ నుంచి ఉచిత రవాణా సదుపాయం కల్పించారు. ప్రసాద వితరణ చేపట్టారు.

పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి →



ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం



గౌరీపరమేశ్వరులను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మాకవరపాలెం: గౌరీపరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లచ్చన్నపాలెంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం గ్రామస్తులంతా గౌరీపరమేశ్వరుల విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

అనకాపల్లి: పరిశుభ్రమైన తాగునీటిని తాగడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అన్నారు. స్థానిక వార్డు పరిధిలో అంజయ్యకాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో వాటర్ ట్యాంక్ చుట్టుప్రహరీ నిర్మాణం పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. రూ.8.50లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నారు. క్లీనింగ్ పనులు కూడా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశలు వారీగా వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. వార్డులో ఎక్కడైనా సమస్యలు ఉంటే, తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జానకీరామరాజు పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత

క్లుప్తంగా

ఎంఈవోకు సత్కారం



ఎంఈవో మూర్తిని సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఎస్.రాయవరం: మండలంలో ఉత్తమ సేవలు అందించిన మండల విద్యాశాఖాధికారి ఏఎస్ఎన్ఎస్ మూర్తికి జిల్లా అధికారులు పురస్కారం అందివ్వడంతో మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద పీఆర్టీయూ సంఘ సభ్యులు ఎంఈవోను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు బొజ్జా రామారావు,గారా ప్రకాష్,రమేష్,వై.డి.వి.కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అపరాల సాగుపై అవగాహన



అపరాల సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్

మునగపాక: రైతులు అపరాల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ సూచించారు. మండలంలోని వల్లపు ఆనందపురంలో శనివారం అపరాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పెసర, మినుము తదితర అపరాల పంటలో రసం పీల్చే పురుగు నివారణకు వేపనూనె పిచికారీ చేయాలన్నారు. కలుపు మందులు సకాలంలో సరైన సమయంలో పిచికారీ చేసిన పొలాల్లో కలుపు నియంత్రణలో ఉన్నట్టు గుర్తించామన్నారు. వరి పొలాల్లో దుక్కి దున్ని నువ్వు పంట జల్లుతున్న రైతులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వీఏఏ మాధవి తదితరులు పాల్గొన్నారు.

నేడు వెలగా కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం

మునగపాక: అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ సమీపంలో ఆదివారం వెలగా కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని సంఘ అధ్యక్షుడు బొడ్డేడ అప్పలనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

చురుగ్గా కులగణన సర్వే



మునగపాకలో కుల గణన సర్వే చేస్తున్న సిబ్బంది

మునగపాక: మండల వ్యాప్తంగా కుల గణన సర్వే చురుగ్గా సాగుతోంది. మునగపాకలో వలంటీర్లు కుల గణన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. శనివారం మునగపాకలో జరుగుతున్న కుల గణన తీరును సర్పంచ్ దిమ్మల అప్పారావు పరిశీలించారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

అచ్యుతాపురం: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని స్థానిక సీఐ బుచ్చిరాజు తెలిపారు. స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన వారికి శనివారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి పి.జయవర్ధని (భవానీ విద్యానికేతన్), రెండవ బహుమతి కె.విమల(లోటస్ స్కూల్), మూడవ బహుమతి కె.స్రవంతి(భవానీ విద్యా నికేతన్) పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలకు అలవాటు పడడం వల్ల భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలకు ధైర్యంగా హాజరు కాగలరని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ పరీక్షలను రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేత అప్పారావు, అచ్యుతాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, కైట్స్ కళాశాల కరస్పాండెంట్ గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, జి.గీతా కృష్ణ, బాలాజీ, సోమునాయుడు, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.



భీమిలి బహిరంగ సభకు నక్కపల్లి మండలం నుంచి బయలుదేరిన నేతలు, కార్యకర్తలు



పాయకరావుపేట నుంచి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకులు



గూటూరు శ్రీను, ధనిశెట్టి బాబూరావు ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకులు



కె.వెంకటాపురం నుంచి తరలి వెళ్లిన నాయకులు

సమరోత్సాహం



అడ్డురోడ్డులో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సమన్వయకర్త కంబాల జోగులు

విశాఖ జిల్లా భీమిలిలో జరిగిన సీఎం బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల నుంచి కార్యకర్తలు, నాయకులు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని ర్యాలీగా తరలివెళ్లారు. దీంతో దారులన్నీ భీమిలి వైపే సాగాయి. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులకు దిశా నిర్దేశం చేస్తూ ఉత్సాహంగా అందరినీ తీసుకుని సీఎం సభాస్థలికి బయలుదేరి వెళ్లారు.

- సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు
- మేము సైతం సిద్ధం అంటూ కదంతొక్కిన కార్యకర్తలు
- జై జగన్ నినాదంతో మార్మోగిన జాతీయరహదారి



మునగపాకలో కార్ల ర్యాలీని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

నక్కపల్లి: కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామ కృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు సీఎం సభకు భారీగా తరలివెళ్లారు. అడ్డురోడ్డు జంక్షన్‌లో నియోజకవర్గం నుంచి వెళుతున్న ర్యాలీని నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు జెండా ఊపి ప్రారంభించారు. నక్కపల్లి నుంచి తరలి వెళ్లిన వారిలో ఎంపీపీ ఏనుగుపల్లిరత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జిలు అయినంపూడి మణిరాజు,పొడగట్ల పాపారావు, యలమంచిలి తాతబాబు, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, గంటాతిరుపతిరావు,గొర్ల గోవిందు, దేముళ్ల, నిట్లగోవిందు,పక్కుర్తిరమణ, కొల్నాటి బుజ్జి, సర్పంచ్‌లు తళ్ల బార్గవ్, సురేష్ వర్మ,కర్రిరాజబాబు, చందిన కొండలరావు,నాగఅప్పలరాజు,ముసలయ్య,వెదుళ్లరమణ, అల్లురమణ, నర్సింహమూర్తి, జేసీఎస్ కన్వీనర్లు సూరాకాసుల గోవిందు, వియ్యపు శ్రీను మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి సింహాచలం దేవస్థానం సభ్యురాలు శేషారత్నం, సురేష్‌రాజు,బలరామరాజు తదితరులున్నారు.

పాయకరావుపేట: మండలం నుంచి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో 10 బస్సులు, 10 కార్లలో పార్టీ శ్రేణులు బయలుదేరారు. చిక్కాల రామారావు ఆధ్వర్యంలో వెళ్లిన వారిలో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శులు కోడ కోటేశ్వరరావు, యజ్జల అన్నవరం, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దేవవరపు రాజేష్ ఖన్నా, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, మంగవరం, గోపాలపట్నం, మాసాహేబుపేట, కేశవరం, కందిపూడి, పెంటకోట, సర్పంచ్‌లు వంగలపూడి రామారావు, పన్నీరు బాబ్జి, గెడ్డమూరి శ్రీనివాసరావు, మేడిశెట్టి రామగోవిందు, పందరి ధర్మాజీ, చేపల నాగమణి తాతాజీ, నాయకులు పల్లేల కృష్ణార్జునరావు, కోనే శివ, పల్లేల లక్ష్మణ్ తదితరులున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు ఆధ్వర్యంలో నాలుగు బస్సులు, నాలుగు కార్లలో సీఎం సభకు తరలి వెళ్లారు. వీరితో పాటు వైఎస్ ఎంపీపీ పల్లేల స్వామి, పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కాధా రామకృష్ణ తదితరులు తరలి వెళ్లారు.

కోటవురట్ల: మండలంలోని 25 గ్రామ పంచాయతీల నుంచి 10 బస్సుల్లో సీఎం సభకు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్. సీతారామరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యల్లపు కుమారరాజా, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ చామంతుల శ్రీనివాస్, మండల కన్వీనర్ గోపాలకృష్ణ తదితరులు భారీగా తరలివెళ్లారు.

ఎస్.రాయవరం: మండలం నుంచి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, పాలవర్తి పాపారావు,కర్రి సత్యనారాయణ, ధూళి శ్రీనుబాబు,కొప్పిశెట్టి సత్యం, మల్లే లోవరాజు, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, శ్రీపతిరాజు, దోసపాత్రుని హనుమంతరావు,కాసెపు అప్పన్న, అల్లాడ నాగరాజు,గరగా శ్రీనివాసరావు,వెలగా శ్రీనివాసరావు,గుర్రంనానాజీ, పోచిన నరేష్, వెదుళ్ల బంగారి,చోడిపల్లి కోదండ, చోడిపల్లి గోవిందు, పుట్టా సుధాకర్, అద్దేపల్లి బొజ్జన్న తరలి వెళ్లారు.

అచ్యుతాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. అచ్యుతాపురం, పూడిమడక, హరిపాలెం, మార్టూరు,ఎం.జగన్నాథపురంతో పాటు పలు గ్రామాల నుంచి బస్సుల్లో భారీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండల కేంద్రం రాంబిల్లితో పాటు ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు బస్సులు, కార్లు ఇతర వాహనాల్లో ఉత్సాహంగా సీఎం సభకు తరలివెళ్లారు. ఎన్నికలకు మేము సైతం సిద్ధం అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమరోత్సాహంతో వెళ్లారు.

మునగపాక: మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సీఎం సభకు తరలివెళ్లారు. మునగపాకలో కార్ల ర్యాలీని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి సీఎం కావడం తథ్యమన్నారు. పార్టీ శ్రేణులు దాసరి అప్పారావు,దొడ్డి బుజ్జి, బొడ్డేడ శ్రీనివాసరావు,చదరం అప్పలనాయుడు,నరాలశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మునగపాకలో జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు,పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు తదితరులు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

యలమంచిలి/యలమంచిలి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభకు మండలం, మున్సిపాలిటీ నుంచి వైఎస్సార్‌సీపీ నేతలు భారీగా తరలివెళ్లారు. యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఆధ్వర్యంలో పట్టణంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు వెళ్లారు. మండలంలో పులపర్తి,కృష్ణాపురం, ఏటికొప్పాక, బయ్యవరం,పీఎస్ఆర్ పేట,ములకలాపల్లి,కొక్కిరాపల్లి గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న బస్సుల్లో ఎంపీపీ బోదెపు గోవింద్, సేనాపతిరాము,కర్రి శివ,నగిరెడ్డి అచ్చియ్యనాయుడు, యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు అత్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, సీనియర్ నాయకులు పాలరౌతు నర్సింగరావు, గొర్లె అప్పలనాయుడు, నగిరెడ్డి రమణ, దూది నర్సింహమూర్తి,రాజాన మహాలక్ష్మి,రాజాన శ్రీను,గొన్నాబత్తుల శివ, ఊటకూటి శేఖర్,మర్రిరాజు,గోపిశెట్టి రాజు,మొగలపల్లి సత్యన్నారాయణ(పండు),గొర్లె వెంకట్,కరణం సత్తిబాబు,కాళ్ల సర్వేశ్వరరావు,అచ్చారావు,కాళ్ల సీతారాం,ఇత్తంశెట్టి సత్యనారాయణ,పిళ్లా త్రినాథ్,అడపా అప్పనాయుడు,దుబాసి అప్పలనాయుడు తదితరులు వెళ్లారు.



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు బస్సుల్లో బయలు దేరుతున్న మునగపాక వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఎస్.రాయవరం నుంచి భీమిలి సభకు తరలి వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అడ్డురోడ్డు మీదుగా భీమిలి సభకు బయలుదేరిన ఎస్.రాయవరం మండల నేతలు



అచ్యుతాపురం మండలం నుంచి బస్సులో బయలుదేరుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



రాంబిల్లి మండలం నుంచి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



యలమంచిలి మండలం ఏటికొప్పాక నుంచి సీఎం సభకు బయలుదేరుతున్న నాయకులు



బస్సులో సీఎం సభకు బయలుదేరుతున్న బయ్యవరం, పీఎస్ఆర్ పేట, ములకలాపల్లి గ్రామాల వైఎస్సార్‌సీపీ నేతలు



మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ఆధ్వర్యంలో భీమిలి వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



యలమంచిలి మండలం పులపర్తి,కృష్ణాపురం గ్రామాల నుంచి బయలుదేరిన కార్యకర్తలు,నాయకులు

అవగాహనతో రొమ్ము క్యాన్సర్ నివారణ

డాక్టర్ లీల దిగుమర్తి



క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లీల దిగుమర్తి




అవగాహన కార్యక్రమానికి హాజరైన బాలికలు, వారి తల్లిదండ్రులు

నక్కపల్లి: మహిళల్లో వచ్చే రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌ను అవగాహనతో నివారించవచ్చని ప్రముఖ క్యాన్సర్ వైద్యులు లీల దిగుమర్తి తెలిపారు. శనివారం ఆమె వేంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు, పూర్వ ప్రధానోపాధ్యాయుడు కోడిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలలో వచ్చే రొమ్ము క్యాన్సర్ హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమ వైరస్),గర్భాశయ క్యాన్సర్‌లను ముందుగా స్క్రీనింగ్ చేసి నివారించవచ్చన్నారు. అమెరికాలోని బోస్టన్‌కు చెందిన మానవ సేవ అనే స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్‌లోని ఈసీకే అభివద్ధి సంస్థ భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు ఈరెండురకాల క్యాన్సర్‌లను నివారించుటకు గాను టీకాలు వేయడం, వైరస్ గుర్తించడం, స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులకు కూడా స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు మానవ సేవ సంస్థ ద్వారా ఉచితంగా రెండు డోసుల వ్యాక్సిన్ ఇస్తున్నట్టు చెప్పారు. మానవ సేవ సంస్థ వ్యవస్థాపకుడు ద్వివేదుల శాస్త్రి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌తో బాధపడిన తన భార్య లక్ష్మి పేరున మానవ సేవా సంస్థను స్థాపించానన్నారు. ఈ సంస్థ ద్వారా బాలికలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సుమారు రూ.10లక్షల వ్యయంతో పెద రామభద్రపురం జిల్లాపరిషత్ పాఠశాలలో, రూ.25లక్షల వ్యయంతో వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీకాలు వేసే కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు.

రబీ పంటలపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న జగన్నాథరావు

అనకాపల్లి: జిల్లాలో రైతులు రబీపంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ పి.వి.కె.జగన్నాథరావు అన్నారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో శనివారం శాస్త్రవేతలతో టీ అండ్ వీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీసీజన్‌లో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, బొబ్బర్లు, ఉలవులు, జనుము, మొక్కజొన్న వంటి పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు, ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల వర్షాలు కురిసినందున నువ్వులు, అపరాలు, మొక్కజొన్న సాగుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆశాదేవి, ఆదిలక్ష్మి, కె.వి.రమణమూర్తి, శిరీషా, పి.శ్రీదేవి, సీతారామలక్ష్మి, డి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ ఎస్ఐగా తేజేశ్వరరావు



అనకాపల్లి: అనకాపల్లి రూరల్ ఎస్ఐగా జి.తేజేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరవాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి, సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ సీహెచ్ నర్సింగరావు అనకాపల్లి జాతీయ రహదారి పోలీస్ స్క్వాడ్‌కు బదిలీపై వెళ్లారు.

సత్ప్రవర్తనతో ప్రశాంతత



జైలులో ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రదీప

అనకాపల్లి: క్షణికావేశంలో చేసిన తప్పుల కారణంగా కొంతమంది జైలుశిక్షలు అనుభవిస్తారని, సత్ప్రవర్తనతో మెలగడం వల్ల ప్రశాంతమైన వాతావరణంలో జీవించవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.ప్రదీప అన్నారు. స్థానిక మెయిన్‌రోడ్డు సబ్ జైల్‌లో 'బాలనేరస్తుల గుర్తింపు, న్యాయసహాయం' పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు నేరాల గురించి వివరించారు. అనంతరం సబ్‌జైల్‌లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఎన్.గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం కేసులో వ్యక్తి అరెస్టు

అనకాపల్లి: ఓ ఇంటిలోంచి పోలీసులు మద్యం స్వాధీనం చేసుకున్న కేసులో వెల్లంకి లీలామోహన్ గోవింద్ అనే వ్యక్తిని శనివారం అరెస్టు చేశారు. స్థానిక మిరియాల కాలనీలో తాళంవేసి ఉన్న ఇంటిలోంచి సుమారు రూ.2లక్షలు విలువచేసే మద్యాన్ని శుక్రవారం ఎస్ఈబీ సీఐ అనీల్‌కుమార్ స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఇంటి యజమానిని అరెస్టు చేసి విచారిస్తున్నట్టు సీఐ చెప్పారు.

గౌతమ పఠన మందిరం సేవలు అభినందనీయం



ఆదర్శ రైతులను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

మునగపాక: గౌతమపఠన మందిరం సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కొనియాడారు. స్థానిక గౌతమపఠన మందిరం వార్షికోత్సవం ముగింపు సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన పలు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన శుక్రవారం రాత్రి బహుమతులు అందజేశారు. అనంతరం ఆదర్శ రైతులను సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గౌతమ పఠన మందిరం ద్వారా ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠకులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మందిరం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పఠనమందిరం అధ్యక్ష, కార్యదర్శులు దాడి సూరిబాబు, వెలగా శ్రీనివాసరావు,సర్పంచ్ దిమ్మల అప్పారావు,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, పాలసంఘ అధ్యక్షుడు మళ్ల సంజీవరావు, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధారాణి,పాలకవర్గ సభ్యులు దాడి శ్రీరామమూర్తి, అప్పలనాయుడు,ఆడారి లక్ష్మణరావు,కుంది సూర్యనారాయణ,మారిశెట్టి అప్పారావు,పెద్దలు ఆడారి కాశీబాబు,కాండ్రేగుల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అప్పన్నకు విశేషంగా నిత్యకల్యాణం



మాంగల్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు అక్షింతలు, ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు.

8 మద్యం సీసాలు స్వాధీనం

పరవాడ: మండంలోని మంత్రిపాలెం, మడకపాలెం గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలపై పోలీసులు శనివారం దాడులు జరిపారు. మడకపాలెంలో ఓ పాన్‌షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 4 మద్యం (180ఎంఎల్) సీసాలు స్వాధీనం చేసుకుని కె.పైడిమ్మపై కేసు నమోదు చేశారు. అలాగే మంత్రిపాలెంలో కె.రాజుకు చెందిన పాన్‌షాపుపై దాడి చేసి 4 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్టు ఎస్‌ఐ ఎస్.సురేష్ చెప్పారు.